RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 72 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 4 బుధవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రంగారెడ్డి జిల్లాలో "వికసిత్ కృషి సంకల్ప అభియాన్"పై విస్తృత అవగాహన కార్యక్రమం





రంగారెడ్డి జిల్లా / నగరనిజం: రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం మరియు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నేడు (జూన్ 3, మంగళవారం) "వికసిత్ కృషి సంకల్ప అభియాన్"పై రైతు వేదికలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.పాపిరెడ్డిగూడ, లింగంధన, ఇప్పలపల్లి, చంద్రధన, రాంపూర్, అంతారం, చటాన్‌పల్లి, నాగులపల్లి, కొల్లూరు గ్రామాల నుంచి 1190 మంది రైతులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అభియాన్ ముఖ్య ఉద్దేశం ı రైతులలో అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతికతలు, స్థిరమైన వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచి దిగుబడి, ఆదాయాన్ని మెరుగుపరచడమే.ఈ సందర్భంగా రైతులకు అధునాతన పంట విధానాలు, తోటల సాంకేతికతలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు పరిచయం చేశారు. మట్టిలో పోషకాల స్థితిని తెలుసుకునేందుకు రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించి, విశ్లేషణ తర్వాత సమతుల్య ఎరువుల వినియోగంపై నిపుణుల సిఫార్సులు అందించనున్నారు.డ్రోన్ల వినియోగం ద్వారా పంటలపై నిఘా, స్ప్రేయింగ్ పనులు సమర్థవంతంగా నిర్వహించేందుకు రైతులకు మార్గనిర్దేశనం చేయబడింది. పశువుల ఆరోగ్య నిర్వహణ, వ్యాధుల నివారణ, పోషకాహార మేత పంటలపై కూడా అవగాహన కల్పించారు.రైతు బంధు వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ప్రతి సీజన్‌కు ఎకరానికి ?5,000 ఆర్థిక సహాయం అందిస్తూ, నాణ్యమైన ఎరువులు సబ్సిడీ ధరకు అందిస్తున్నదని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల వల్ల విత్తనం వేయడంలో సకాలం, నేల ఆరోగ్యం మెరుగుదల, దిగుబడి పెరుగుదల, ఆదాయ వృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఎస్.కె. బాల్ (ICAR-CRIDA), డా. డి. సుధీర్, డా. శ్రీకృష్ణ, డా. ప్రియా, డా. భార్గవి, డా. జి. ప్రతిభ, డా. కె. నాగశ్రీ, హార్టికల్చర్ అధికారి హిమబిందు, మండల వ్యవసాయ అధికారిణి రాజేశ్వరి, అనిత, విస్తరణ అధికారిణి రేణుక తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ పునరుజ్జీవనానికి, రైతుల ఆదాయ వృద్ధికి, సాంకేతికంగా ముందడుగు వేసే వ్యవసాయ సమాజ నిర్మాణానికి బలమైన మద్దతు లభించిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో రిజర్వేషన్ నిబంధనలు పాటించని నిర్వాహకులు

- కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్టి/ఎస్టి మోర్చా డిమాండ్







హైదరాబాద్ జూన్ 3 (నగరనిజం న్యూస్ ): తెలంగాణలోని ప్రముఖ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు కల్పించాల్సిన రిజర్వేషన్లను అమలు చేయకుండా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బి.విభాగం (మేనేజ్‌మెంట్ కోటా) , సి విభాగం (ఎన్ఆర్ఐ కోటా) సీట్లను కోట్ల రూపాయలకు విక్రయిస్తున్న దారుణ పరిస్థితిపై భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా , దళిత మోర్చా తీవ్రంగా స్పందించాయి. ఈ వ్యాపార ధోరణిని ఖండిస్తూ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద నేతలు ధర్నా చేపట్టారు.బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వారు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అందించిన వినతిపత్రంలో, రాష్ట్రంలోని పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను రూ.10 నుండి 15 లక్షల వరకు వసూలు చేస్తూ అమ్ముకుంటున్న దారుణ వ్యవస్థను వివరించారు. కనీస నిబంధనలను పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారంగా మలచి, పేద మరియు తక్కువ వనరులు ఉన్న ఎస్సీ/ఎస్టీ విద్యార్థులను అణచివేస్తున్న ఈ వ్యవస్థను తక్షణమే ఆపకపోతే, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు ప్రారంభించాల్సి వస్తుందని బీజేపీ ఎస్టీ, ఎస్సీ మోర్చా నేతలు హెచ్చరించారు.రాష్ట్రంలో రిజర్వేషన్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్న ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల వివరాలు ఇలా ఉన్నాయి:1. సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల 2. అనురాగ్ విశ్వవిద్యాలయం3. మల్లారెడ్డి విశ్వవిద్యాలయం4. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల5. సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల6. గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల7. ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల8. ఏస్ ఇంజినీరింగ్ కళాశాల9. శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల10. వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల11. శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల12. గోకరాజు గంగరాజు ఇంజినీరింగ్ కళాశాల13. గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల14. విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల15. బివి రాజు సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ16. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల17. నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలఈ కళాశాలల్లో జరుగుతున్న రిజర్వేషన్ ఉల్లంఘనలను పట్టించుకుని, బాధ్యత వహించాల్సిన అధికారులే మౌనం పాటించడం బాధాకరమని వారు అన్నారు. ప్రభుత్వమే ఈ విధంగా పరోక్షంగా ప్రైవేటు కళాశాలల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న తీరును బీజేపీ మోర్చాలు తీవ్రంగా ఖండించాయి.

## రేణుక ఎల్లమ్మ,పోచమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన

- మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







కందుకూరు,జూన్ 3(నగర నిజం) :మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని మీర్కాన్‌పేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ,పోచమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులు ఎమ్మెల్యేని ఘనంగా ఆహ్వానించి,సంప్రదాయ సంపన్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కావలసిన సౌకర్యాల పరంగా ఎమ్మెల్యే గ్రామస్థులకు హామీ ఇచ్చారు.గ్రామస్తుల అభ్యర్థనలపై స్పందిస్తూ,భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పిఎసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, స్థానిక మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,నియోజకవర్గం సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహ రెడ్డి,స్థానిక మాజీ ఎంపిటిసి కాకి రాములు,ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్లు పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి ,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,ఢిల్లీ గణేష్,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,ఎస్సీ సెల్ సామయ్య,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,ఉద్యమకారుడు కాకి నర్సింహ,సీనియర్ నాయకుడు సురసాని సుదర్శన్ రెడ్డి,కార్యదర్శి బర్కం వెంకటేష్,యూత్ నాయకుడు గొర్రెంకల రామకృష్ణ,గ్రామ అధ్యక్షుడు కాసోజు శివప్రసాద్ చారి,నాయకులు శంకరి తిరుపతయ్య,ఢిల్లీ పాండు,అంజయ్య,బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినఆర్ఎస్ ప్రవీణ్

- పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 3 (నగరనిజం న్యూస్ ) : అంబేద్కర్ పేరుచెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొకిన మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పై నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారని ఆరోపించారు.కోడింగ్ విధానం పై ఏడాదికి 4 కోట్లు ఖర్చు చేశారు240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే 4 కోట్లు అవుతాయా..?మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తా అని...రెండు సంస్థల అనుమతి తీసుకున్నారు ఈ - టెండర్ ప్రక్రియ కూడా చేయలేదుఅంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేరు తో లూటీ చేశారన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదు ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలి ఐఐటీ.. జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారు.. టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి లేదు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నాంఉచితంగా నేర్పిస్తుంది ప్రభుత్వం కాగ్ ప్రభుత్వం నివేదిక కోరింది సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారు11 ఏండ్లలో ఎస్సి గురుకుల లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదు..కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయన్నారు..యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదని దుయ్యబట్టారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా?

- కేటీఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ డిమాండ్



హైదరాబాద్ జూన్ 3 (నగరనిజం న్యూ స్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా? మాజీ ముఖ్యమంత్రి గా,పార్టీ అధ్యక్షుడు గా కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఎందుకు జరపలేదని ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రశ్నించారు.మంగళవారం గన్ధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేటిఆర్,కేసీఆర్ లు తెవ్లన్గన ప్రజలను అవమానించారని బేషరతుగాకేటిఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాన్ చేసారు.తెలంగాణ కోసం తల తాకట్టు పెట్టి, చావు నోట్లో తల పెట్టిన అన్న కేసీఆర్ ఎక్కడతెలంగాణ రాష్ట్ర ఉత్సవాలను బిఆర్ఎస్ నాయకులు అవమానించారుతెలంగాణ కోసం పుట్టిన పార్టీ ఉత్సవాలకు ఎందుకు రాలేదుతెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉంటె ఓర్వలేక కొంత మంది నాయకులు విదేశాలలో తిరుగుతున్నారుకేటిఆర్ టెక్సాస్ లో గింటన్ అనే ఊరు మరో గుంటూరు అంటుండు గుంటూరు పేరు కేటీఆర్ నోట్లో ఎందుకు వచ్చిందిటెక్సాస్ లో తెలంగాణ పరువును కేటిఆర్ బజారున పెట్టిండుతెలంగాణ లో ఏ ప్రాంతం కేటిఆర్ కు కనిపించలేదా?టెక్సాస్ లో తల దాచుకోవడానికి కేటిఆర్ విల్లా కొన్నాడుతప్పు చేస్తే ఇక్కడ దాచుకున్న వదిలి పెట్టే ప్రసక్తి లేదుఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సెటిల్ చేయడానికి కేటిఆర్ విదేశాలకు పోయిండువిదేశాలలో ఎన్ని చిల్లర వేశాలు వేసినా కూడా ప్రజల ఆశీర్వాదం సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కోతల ప్రభాకర్ రెడ్డికి లేదుకొత్త ప్రభాకర్ రెడ్డి సలహాలు,ఆలోచనలు కేటిఆర్ కు బిఆర్ఎస్ నాయకులకు ఇవ్వాలి..2023 లో బిఆర్ఎస్ కు ప్రతిపక్ష హెూదా వచ్చింది2028 ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా రాకుండా ప్రజలు చూసుకుంటారన్నారు.



# పేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం

- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్ జూన్ 3 (నగరనిజం న్యూస్): పేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కుషాయిగూడ, అల్వాల్ పి. హెచ్.సి లకు క్యాన్సర్ పరీక్షాపరికరాలు మహతి ఫౌండేషన్ సహకారంతో అందించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కార్యక్రమ్మనికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కొంతమంది తాగి ఆరోగ్య ని చెడగొట్టుకోవచ్చు కానీ నాకు ఆరోగ్య శాఖతో చాలా అనుబంధం ఉంది. దీంట్లో ఎన్ని బాధలు ఉంటాయో నేను కళ్ళారా చూశాను.ఈ శాఖ ఎంత బలపడితే, ఎంత గొప్పగా పని చేస్తే ప్రజలకి పేదరికం నుండి బయటపడే ఆస్కారం ఉంటుందన్నారు.. వైద్యానికి అయ్యే వచ్చే ఖర్చు అనుకోకుండా వచ్చే ఖర్చు. తల్లి ప్రేమకు ధనిక, పేద తేడా ఉండదు. ఎంత టెక్నాలజీ పెరిగిన క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.నవరత్నాలలో మీ కంపెనీ ఉన్నందుకు గర్వపడుతున్నాను. ప్రజలకోసం ముందుకు వచ్చి డబ్బులు ఇస్తున్నందుకు సంతోషం.గరీబోళ్ల అడ్డా అంటే మల్కాజ్గిరి. ఎవరు పొట్ట చేత పట్టుకొని వచ్చిన మొదట ఉండేది మల్కాజ్గిరి లోనే. అందుకే దీన్ని మినీ ఇండియా అంటారు. హైదరాబాద్ అనగానే హైటెక్ సిటీ చూసి మనం మురిసిపోకూడదు,దాని పక్కనే దుఃఖాలతో నిండిన బస్తీలు ఉంటాయి. వాళ్లకి మనం అండగా ఉండాలి.కొంతమంది తాగి ఆరోగ్య ని చెడగొట్టుకోవచ్చు కానీ పేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం. ఈ జిల్లా మొత్తంలో ఏ హాస్పిటల్లో ఏ సౌకర్యాలు కావాలో నాకు ఇవ్వండి తప్పకుండా మీకు ఇప్పించే ప్రయత్నం చేస్తాను. కొత్తగా మంత్రి అయిన నాడు MNJ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో , NIMS లో పెట్ స్కాన్ లేదు. నేను 25 కోట్లతో రెండు పెట్ స్కాన్లు తీసుకొచ్చి పెట్టాను. మీలాంటి ఒక సంస్థను రిక్వెస్ట్ చేసి 17 కోట్లతో కేంద్ర సెంటర్ ను ఏర్పాటు చేశాము. వైద్యం నారాయణనో హరి. డాక్టర్ల జీతాలు ఏంటి, మీ సమస్యలు ఏంటి, మీ కష్టాలు ఏంటో నాకు తెలుసు. డాక్టర్లకు జీతాలు అతితక్కువ ఉంటున్నాయి. డాక్టర్స్ కి కడుపునిండా జీతం ఇచ్చి పని చేయించుకోండి. ఎన్నో వేల కోట్లు దేనికో ఖర్చు పెడుతున్నాము కానీ ఈ శాఖకు ఖర్చు పెడితే ఫ్రూటిఫుల్ ఎక్స్పెండిచర్ అని చెప్పాను.ఆశావర్కర్లకి జీతాలు సరిగాలేవు. మీకు కూడా మంచి రోజులు వస్తాయి.నాకు వేరే వ్యాపకం లేదు. సమస్యలు నా దృష్టికి తీసుకొని రండి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తానని, ఎంత పని చేసినా మీ ఋణం తీర్చుకోలేనిది అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,IOCL CGM ARV బద్రీనాథ్, DMHO మేడ్చల్ – మల్కాజ్గిరి Dr. C. ఉమా గౌరీ, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో

- లబ్ధిదారులకు 3 నెలల బియ్యం
- మోడీకి ధన్యవాదాలు తెలియజేసిన తాండూర్ బీజేపీ నేతలు..



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3: కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి ద్వారా రానున్న వర్షా కాలం నేపథ్యంలో.. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకి3 నెలల బియ్యం ఒకేసారి ఇస్తున్న సందర్భంగా మోడీకి ఈ సందర్భంగా తాండూర్ బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో రేషన్ షాప్ దగ్గరకి వెళ్లి పర్య వేక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముది రాజ్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, నాయకులు మల్లేష్, జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్,పట్టణ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణం చేయాలని,..వికారాబాద్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ కు విజ్ఞప్తి చేసిన మాజీ కౌన్సిలర్ లావణ్య భద్రేశ్వర్

నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం నడి బొడ్డున గల శ్రీ భద్రేశ్వర దేవాలయం దగ్గర కల్వర్టు నిర్మాణం చేయాలని కోరుతూ తాండూరు మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ కు మాజీ కౌన్సిలర్ లావణ్య భద్రేశ్వర్ వినతిపత్రం అందజేశారు. కల్వర్టు నిర్మాణం కోసం కౌన్సిల్ లో కూడా ఆమోదం పొందడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని.. కల్వర్టు నిర్మాణం చేయించాలని మాజీ కౌన్సిలర్ లావణ్య భద్రేశ్వర్, మున్సిపల్ ప్రత్యేక అధికారికి విజ్ఞప్తి చేశారు.

# టీబీ ముక్తా భారత్ అభియాన్‌లో భాగంగా.. అగ్గనూర్ ఆరోగ్య ఉపకేంద్రం లో వైద్య శిబిరం



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3:తాండూర్(అగ్గనూర్): వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం అగ్గనూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ ముక్తా భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రుబియా నాజ్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. రవీంద్ర యాదవ్ హాజరై మాట్లాడుతూ.. టీబీ లక్షణాలతో బాధపడుతున్న వారికి, రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, ఛాతిలోనొప్పి మొదలగు లక్షణాలు ఉన్న 310 మందికి స్క్రీనింగ్ చేసి ఎక్స్ రే ద్వారా 115 మందికి టీబీ పరీక్షలు చేశారు . పరీక్షించిన అనంతరం టీబీ రోగం పాజిటివ్ వచ్చిన వారికి 6 నెలల పాటు ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా నెలకు వెయ్యి రూపాయల చొప్పున 6 నెలల పాటు పౌష్టిక ఆహారం కోసం పేషంట్స్ అకౌంట్ లో అమౌంట్ జమజేయడం జరుగుతుందని జిల్లా టీబీ అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ విజయ, సుశీల, సూపర్ వైజర్ శోభారాణి , పల్లె దవాఖాన డాక్టర్ భువనేశ్వరి, ఎం ఎల్ హెచ్ పీ వైష్ణవి, టీబీ సూపర్వైజర్ రహత్ అలీ, ఏఎన్ఎంలు వీరమణి ,రోజారమణి, ఆశ కార్యకర్తలు సువర్ణ , అన్నపూర్ణ విజయలక్ష్మి, వీరమణి, దస్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్





వనపర్తి జిల్లా జూన్ 3 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.వనపర్తి జిల్లాలో జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పానగల్ మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని, అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లు కట్టుకునే నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి: నగర నిజం జూన్ 3 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ లో చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎడవల్లి గ్రామం 1 కొండ్రి జంగమ్మ భర్త రాములు 2 తౌటి ప్రశాంత్రా భర్త భీమయ్య కు మంగళవారం నాడు రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ రిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ సిమెంట్ ఇవ్వడం జరిగింది నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గ తన ట్రస్టు ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞలు తెలియచేయడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ తాజా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ అధ్యక్షులు మల్లేష్ మల్లారెడ్డి లింగయ్య మల్లేష్ భిక్షమాచారి కరుణాకర్ రెడ్డి లక్ష్మమ్మ నరసింహ భాషతదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పెట్రోల్ బంక్, నిర్మాణం పనులను పరిశీలించిన రూ.,2 కోట్ల 20 లక్షలతో పెట్రోల్ బంక్ నిర్మాణం

- పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్ కు సూచించారు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్







వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 4 ప్రతినిధి (ఎర్రమన్ను బాలరాజు) మంగళవారం నాడు వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పరిశీలించారు. నిర్మాణం పనుల్లో రాజీపడొద్దని నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.వినియోగదారుల అభీష్టం మేరకు నాణ్యతతో కూడిన ఇంధనం సరఫరా జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోలీసు శాఖ పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఆయన అన్నారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేసి పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, కృష్ణయ్య,,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, మిషన్ భగీరథ డి ఇ విజయ కుమార్, సైట్ ఇంజనీర్. నరేష్, ఏఆర్ఎస్సై, నాగరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవేలబుల్ పాఠశాలలకు ధరఖాస్తులకు ఆహ్వానం షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి రాంలాల్




నాగర్ కర్నూల్ జూన్ 3 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లాలోని ఎస్సీ కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 2025 -26 విద్యా సంవత్సరమునకు, బెస్ట్ అవైలబుల్ పాఠశాల యందు 1,5 తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వారై ఉండి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారు 1.50 లక్షలకు మించని వారు అర్హులని పేర్కొన్నారు. 1వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు 2 పాస్ ఫొటోలు, కులం, ఆదాయం, స్థానికం, జననం (01.06.2019 నుండి 31.05.2020) మధ్య జన్మించిన ధ్రువపత్రాలతో పాటు ఆధార్, రేషన్ కార్డు ప్రతులుపై గజిటెడ్ అధికారిచే సంతకం తప్పనిసరి అన్నారు. అలాగే 5వ తరగతిలో ప్రవేశం పొందు విద్యార్థులు దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, స్థానికం, నాలుగవ తరగతి పాసైన బోనఫైడ్ సర్టిఫికెట్ (ఒరిజినల్), ఆధార్, రేషన్ కార్డుల ప్రతులపై గజిటెడ్ అధికారిచే సంతకం చేయించి, జూన్ 16, 2025 సాయంత్రం ఐదు గంటల లోగా షెడ్యూలు కులముల అభివృద్ధి అధికారి నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

# కల్వకుర్తి లోని అగ్ని ప్రమాద బాధితులకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అండగా

- లక్ష 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం



కల్వకుర్తి: నగర నిజం జూన్ 3 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) కల్వకుర్తి పట్టణంలోని బస్టాండు వెనకాల సుభాష్ నగర్ కాలనీకి చెందిన మారం రాకేష్, రాఘవేందర్ లాప్టాప్ సర్వీస్ సెంటర్. సూపర్ మార్కెట్ వ్యాపార, వాణిజ్య సముదాయాలు అగ్ని ప్రమాదం బారినపడి మంగళవారం నాడు బాతు తిని పరామర్శించి అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. ఆ సమయంలో బాధిత కుటుంబాలను తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు. శ్రీశైల మల్లికార్జున సత్రం చైర్మన్ , మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు బాధిత సోదరులు రాకేష్, రాఘవేందర్ లకు ఒక లక్ష 7వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. జిల్లాలో ఆర్యవైశ్యులకు ఎప్పుడు అండగా ఉంటామని మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి విసన కర్రల చంద్రకుమార్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, ఆ దనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్,నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్, వెల్దండ మండల శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూర్ మండల శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, పారిశ్రామికవేత్త దత్తాత్రేయులు,గుబ్బ కిషన్, నారాయణరాజు, గుగ్గిల శంకర్ బాధితుడు ఆర్థిక సాయం అందించినందుకు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది పాల్గొన్నవారు దాతలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం - డిఈఓ : రమేష్ కుమార్




నాగర్ కర్నూల్ జూన్ 3 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లా విద్యాశాఖ నాగర్ కర్నూల్ మరియు ప్రజ్వల స్వచ్ఛంద హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ నందు జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ..... దేశ భవిష్యత్ ను నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కానీ దురదృష్టవశాస్తు కొంత మంది వ్యక్తులు అసాంగిక కార్యకలాపాలకు ఉపయోగిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. పాఠశాలల్లో చదువుతో పాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదల మార్పులు, దాని పర్యావసనాల గురించి వివరించాలి, పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ కండక్ట్ చేసినప్పుడు పర్సనల్ విషయాలను చర్చించాలి, అలాగే బాల్య వివాహలను నిరోదించాలి, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య అని, మొబైల్ అనేది నిత్య జీవితం లో భాగం అయిందని దీన్ని వాడడం ద్వారా వచ్చే నష్టాలను వివరించాలి. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నిజమైన వార్తలను వారికి వివరించి దానినుండి బయటపడేలాగా మోటివేషన్ చేయాలని తెలిపారు. శ్రీమతి శోభారాణి జిసిడిఓ మాట్లాడుతూ..పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్ ను ఊయోగించాలి అని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రతివారం ఒక కొత్త విషయం పై అవగాహనా కల్పించాలని మరియు వ్యక్తిగత శుభ్రత, ఆపద సమయం లో ఎలా రిపోర్ట్ చేయాలో చెప్పాలని అన్నారు.సురేష్ కుమార్ సీనియర్ కోఆర్డినేటర్ ప్రజ్వల మాట్లాడుతూ...ప్రజ్వల సంస్థ మనుషుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సంస్థ. పద్మ శ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 30 వేల మంది అమ్మాయిలను కాపడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈరెండు రోజుల శిక్షణ లో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, సైబర్ ద్వారా జరిగే నేరాలను ఎలా అరికట్టాలి అనే అంశాలను వివరించడం జరిగింది. తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల టీచర్స్ కీ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ నేరాలు అరికట్టడం తదితర అంశాలు ఈ శిక్షణలో లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రేసంటేషన్, గ్రూప్ సంభాషణ ద్వారా వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్, జిసి డి ఓ శోభారాణి, ఏ ఎం ఓ షరీఫ్ ఉద్దీన్, ప్రిన్సిపాల్ వేణు ,ప్రజ్వల,స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ కోఆర్డినేటర్ రాము మరియు నాగర్ కర్నూల్ జిల్లా నుండి కేజీబీవీ, మోడల్ స్కూల్, అర్బన్ రెసిడెన్షియల్ నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్ర్రాలను పరిశీలించిన పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్



పాన్ గల్ జూన్ 3 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సెక్రెటరీ డి.ఎస్ చౌహన్ వనపర్తి జిల్లాలో పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి పానగల్ మండలంలోని వెంగళాయ పల్లి, తెల్లరాళ్ళ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మీడియా తో మాట్లాడుతూ ....రైతులు పండించిన ధాన్యం ఒకసారి కొనుగోలు కేంద్రానికి చేరుకున్న తర్వాత పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. తెలంగాణ చరిత్రలో తొలిసారి నాణ్యమైన వడ్లు సేకరించేందుకు వ్యాక్యూం పాడి క్లీనర్లు కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. యంత్రాల ద్వారా చెత్త, తాలు, మట్టిని వేరు చేసి నాణ్యమైన వడ్లు వస్తుందని, తేమ శాతం సైతం తగ్గిస్తుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతులకు అండగా ఉండి మొత్తం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇస్తే ఒక్క గ్రాము తరుగు చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట ఉన్నారు.

# గోపన్ పల్లిలో వైభవంగా జరిగిన ఎల్లమ్మ తల్లి బోనాలు



జూన్ 3, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో మంగళవారం రోజు ఎల్లమ్మ తల్లికి బోనాల తో అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో అనంత నాగిరెడ్డి,చిలకమ్మ,నవీన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,శ్రీనివాసులు,కుమ్మరి బుచ్చన్న,రాములు,కురుమూర్తి గొల్ల భవంత్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి: నగర నిజం జూన్ 3 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మంగళవారం నాడు గ్రామ రజకుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నా ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు, ఎం. ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరీఫ్ రజక సంఘం నాయకులు కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ తిరుపతయ్య, కల్వకోల్ బాలస్వామి, కల్వకోల్ శ్రీనివాసులు, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్ , కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ వేణు, కాంగ్రెస్ నాయకులు గ్రామ భక్తులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోసూరి.బృందకు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే3,( నగర నిజం ప్రతినిధి ):ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన కోసూరి.అప్పారావు కుమార్తె కోసూరి.బృంద (4),ఈ రోజు ఉదయం రోడ్డు ప్రమాదం లో కన్నుమూసింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం దమ్మాయిగూడెం నందు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉన్నం.రాజశేఖర్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, టేకుమట్ల.ప్రభాకర్ ఖలీల్ శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రభుత్వ లక్ష్యం

**నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**





ఖమ్మం: జూన్ 3, ( నగర నిజం ప్రతినిధి):నేలకొండపల్లి : పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సజావుగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలో మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ముజ్జుగూడెం గ్రామంలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పశుసంవర్ధక శాఖకు చెందిన సబ్ సెంటర్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, భైరవుని పల్లిలో రూ. 4 కోట్ల 72 లక్షల 50 వేలతో భైరవునిపల్లి నుండి నాచేపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, చెన్నారం గ్రామం ఎస్సి కాలనీల్లో రూ. 22 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బోదులబండ గ్రామం ఎస్సి కాలనీ , ముస్లిం బజార్ లలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిని ఇప్పుడే ప్రారంభించుకున్నట్లు తెలిపారు. గత పాలకులు అందించిన సంక్షేమ పథకాలను కూడా మన ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని, రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా అందిస్తామని, మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు నాలుగు విడతలుగా రూ. 5 లక్షల రూపాయల సహాయం ఇందిరమ్మ ఇంటి కోసం అందిస్తామని అన్నారు.ముజ్జుగూడెం నుంచి గువ్వలగూడెం రోడ్డు రూ. 2 కోట్ల 60 లక్షలతో మంజూరు చేసామని, త్వరలోనే వాటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విడతలవారీగా అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. శ్రీనివాసరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏడిఏ సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

**ఉచిత విద్యతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన**

**బడిబాట కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్**




మహేశ్వరం జూన్ 03 (నగరనిజం) విద్యార్థులకు ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని పలు గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతోపాటు రాగిజావ ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోటు పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కల్పన జిల్లా కార్యదర్శి బుగ్గ రాములు భువనేశ్వరి, మహేశ్వరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై రైతులకు పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం

**సదస్సులో రైతుల సమస్యలూ తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**




వనపర్తి జిల్లా : నగర నిజం జూన్ 3 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) పానుగల్ మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.వనపర్తి జిల్లాలో జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం నాడు పానగల్ మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని, అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు.భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాండూర్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**ఆక్రమణలపై చర్యలు**

**సమీక్షా సమావేశంలోవికారా బాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ స్పష్టీకరణ.**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3 :వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధి లోని అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ నిర్వహించారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులపై కమిషనర్ ను అడిగి తెలుసు కున్నారు.ముఖ్యంగా శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, టాక్స్ వసూలు,టౌన్ ప్లానింగ్ తదితర ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పలు గ్రాంట్ల నిధులతో దాదాపు 71 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణ సముదాయానికి ముందున్న షెడ్డులను, డబ్బాలను, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయము కలగకుండా నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా అభివృద్ధి పనుల్లో పురోగతిని పెంచేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి , డిఈ మణిపాల్, ఏఈ ఖాజా, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజలకు కేంద్రం పండుగ

**ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం సామాన్య ప్రజలకు సంతోషం**

**బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్ వెల్లడి**




వనపర్తి జిల్లా నగర నిజం జూన్ 3, (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యంతో పాటు గోధుమలు చక్కెర. పంపిణీ పంపిణీ చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు పండుగ చేసుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఎప్పుడు లేని విధంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం తీసుకోవడం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బడుగు జీవులలో బాధలు తొలగించాడని అన్నారు. ముందస్తు వర్షాల వల్ల రాబోయే మూడు నెలల్లో తీవ్రమైన వర్షాలు వచ్చే నేపథ్యంలో ప్రజలు తిండి గింజలకు తిప్పలు లేకుండా ఉండాలని భావిస్తూ ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకున్నదని ఆయన అన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్ గ్రేటర్ మున్సిపాలిటీలో కూడా ఈ రేషన్ బియ్యం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు విడతలుగా నిరంతరం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించాలని ఎక్కడ కూడా అవినీతి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పారదర్శకంగా ఈ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయవలసిన ఆవశ్యకత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. అంతేకాక వేద ప్రజల సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీగా భారతీయ జనతా పార్టీ చరిత్రలో నిలిచిపోయిన అని అన్నారు. ముందు చూపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం వచ్చినా కూడా ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయలేదని గతంలో ఇవ్వవలసిన నిధులు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. లక్ష రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయలేదని రైతులు పెట్టుబడుల కోసం వర్షాలు వస్తున్న నేపథ్యంలో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు రైతాంగ సమస్యలను పరిష్కరించలేకపోతుందని అన్నారు. వెంటనే రైతులకు రైతు భరోసా నిధులతో పాటు బ్యాంకులలో పంటలు ఉన్నారని వడ్డీ లేకుండా ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ కూడా ప్రజలు రైతులు ఇబ్బందులకు గురికాకుండా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డ్రైనేజీలు రోడ్లు. విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. కడుపునిండా అన్నం పెట్టే ప్రభుత్వంగా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజల గుండెలలో గూడు కట్టుకుందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీని చూసి ఈ రాష్ట్ర ప్రభుత్వం నేర్చుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# హిందూ సాంప్రదాయాలు బోనాల పండుగ

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.**

**వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ అమ్మవారికి బోనాల నైవేద్యం.**



మొయినాబాద్, జూన్ 03(నగర నిజం):తెలంగాణ రాష్ట్రంలో కట్టుబొట్టు సాంప్రదాయం దేవతలకు బోనాల నైవేద్యం సమర్పణ భక్తిశ్రద్ధలతో అనవాయతిగా జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ భరత్ వెంకటాపూర్ మహేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారము మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ నూతన దేవాలయంలో బోనాల సంబరాలను ఆ గ్రామస్తులు బంధుమిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు పాల్గొని అమ్మవారిని మక్కులు చెల్లించుకున్నారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం బోనాలు బతుకమ్మలు కట్టుబొట్టు అని తెలిపారు తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లిన ముందుగా దేవాలయాలు దర్శనాలు ఇస్తాయని అన్నారు దేవాలయాల్లోని మనశాంతి ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టాపలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి సరిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచులు మనోజ్ కుమార్ రత్నం ప్రభాకర్ రెడ్డి నాయకులు వెంకటాపూర్ బాల్రాజ్ శ్రీనివాస్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులు పాల్గొన్నారు. ఫోటో రైటర్.. వెంకటాపూర్ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తున్న ఆలయ నిర్మాణ దాతలు మహేందర్ రెడ్డి సరిత రెడ్డి కుటుంబ సభ్యులు.

# జమియత్ ఉలేమా వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సమ్మర్ క్లాసులు ముగింపు

**20 కేంద్రాలల్లో 500 మంది విద్యార్థులకు పైగా ప్రయోజనం**

**జమియత్ ఉలేమా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్ ఆథ ర్ ఖాస్మి..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3 :జమియత్ ఉలేమా వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్లాసులు ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నెల రోజులపాటు కొనసాగిన సమ్మర్ క్లాసులల్లో..విద్యార్థుకి నిర్వహించిన పరీక్షల్లో అద్భుత ప్రదర్శన కనబరిచారనిజమియత్ ఉలేమా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్ ఆథర్ ఖాస్మి వివరించారు.20 కేంద్రాలల్లో 500 మంది విద్యార్థులకు పైగా ప్రయోజనం పొందరని స్పష్టం చేశారు. అదేవిదంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలను ప్రతినిధుల చేతులమీదుగా పంపిణీ చేశారు. సమ్మర్ క్లాసుల ముగింపు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృత్షతలు తెలియజేశారు.

# కాలాకల్ గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పట్టించుకోని సెక్రెటరీ, అధికారులు.

**అక్రమ కట్టడాలు, అక్రమ వెంచర్లకు వత్తాసు పలికిన సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలి:**

**అక్రమాలకు పాల్పడుతున్న సెక్రెటరీ అధికారులపై ఇంటెలిజెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏసీబీ అధికారులు ఎంక్వయిరీ నిర్వహించాలి.**



మెదక్ బ్యూరో/ నగర నిజం: వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి కాలకల్ గ్రామ పంచాయతీ లో ఎక్కడ చూసినా అక్కడ చెత్త పేరుకుపోయిన సంగతి ఫోటోలో చూస్తే తెలుస్తుంది. జాతీయ రహదారి ఇరుపక్కల డ్రైనేజీ పైకప్పు వేయకపోవడంతో పలువురికి గాయాలైన ఘటనలు చాలా ఉన్నాయని గ్రామస్తులు మీడియాతో తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ, చెత్త , నీరు , తదితర అంశాలు పూర్తిగా పూర్తి చేయాలని పలువురు గ్రామస్తులు మీడియాతో తెలిపారు. గ్రామపంచాయతీకి జీరో బిల్ కొన్ని కంపెనీలకు కూడా రావడం జరుగుతుందని దానితో కలకల్ గ్రామ పంచాయతీకి చాలా నష్టం వాటిల్లుతుందని అధికారులు పట్టించుకోని జీరో బిల్లు వస్తున్నా కంపెనీల పై చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులు మీడియాతో తెలిపారు.

# మెదక్ జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సులు షురూ కలెక్టర్

**జూన్ 03 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ**

**రైతుల నుండి విశేష స్పందన**

**టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**

**31 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు లినిర్వహించగా 1150 దరఖాస్తులు స్వీకరణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ బ్యూరో/ నగరనిజం: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుమంగళవారం టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం చిలిపిచేడ్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 31రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఇందులో 1150 దాఖస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు . ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పానుగల్ రోడ్డు విస్తరణలో బాధితులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటాం

**మార్నింగ్ వాక్ లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 4 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు )వనపర్తి పట్టణంలో మంగళవారం నాడు మార్నింగ్ వాక్ లో మున్సిపల్ కార్యాలయం నుండి పానగల్ రోడ్డు గల రోడ్డు విస్తరణ బాధితులను వనపర్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ కోసం సహకరించాలని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నరు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గతంలో రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను పట్టించుకోకుండా నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేశారు గత పాలకులు మాట ఇచ్చి మాట తప్పారని అని బాధితులు వాపోయారురోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులుగత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారని బాధితులు పేర్కొన్నారురోడ్డు విస్తరణ బాధితులు కు గత పాలకులు ఒక్క ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు కుమారులు ఉంటే ఒకరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మిగతా ఇద్దరికీ ఇవ్వలేదన్నారు అలాంటి వారు మా దృష్టికి తీసుకు వచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చినవారికి మూడో ఫ్లోర్లో ఇచ్చి ఇచ్చినందుకు బాధితుల తల్లిదండ్రులుకు మూడో ఫ్లోర్ కు ఎక్కడానికి ఇబ్బందిగా ఉందా అని రోడ్డు విస్తరణ బాధితులు పేర్కొన్నారు కొంతమంది బాధితులు మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్దు మాకు ప్లాట్ ఇప్పించండి మేము ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటామని ఎమ్మెల్యే కి తెలియజేశారురోడ్డు విస్తరణ బాధితుల కోరిక మేరకే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి కలెక్టర్

**సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**గోవుల అక్రమ రవాణాపై చెక్ పోస్టు ఏర్పాటు**

**అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలిలి**

**సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో**

**బక్రీద్ పండుగ శాంతి కమిటీ సమావేశంలో**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ బ్యూరో : నగర నిజం, 03 జూన్ –2025బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు.గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు.బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. మెదక్ పట్టణంలో మరియు జిల్లాలోని ఇతర ప్రాంతాలలోని కబేళాల వద్ద నీటి సమస్యలను నివారించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి" శానిటేషన్ విషయంలో మున్సిపల్, పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారుసోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

4 బుధవారం,జూన్,2025

# మహబూబ్ నగర్ లోని మినీ ట్యాంక్ బండ్ పై సెంటర్ లైటింగ్స్ ప్రారంభించిన

**మహబూబ్ నగర్ ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





మహబూబ్నగర్ జిల్లా నగర నిజం జూన్ 3 మహబూబ్ నగర్ మంగళవారం నాడు కార్పొరేషన్ ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లోని మినీ ట్యాంక్ బండ్ మీద ముడా నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రజలు సాయంత్రం వేళల్లో ట్యాంక్ బండ్ పైన కాలక్షేపానికి చాలా ప్రాంతాలనుంచి వస్తూ ఉంటారని, వాకింగ్ చేయడానికి వస్తారని, బికె రెడ్డి కాలనీ, భగీరథ కాలనీ, మర్లు, పాలకొండ, షాషాబ్ గుట్ట ప్రాంతాలకు చెందిన వందలాది వాహన చోదకులకు సైతం ఈ మార్గంలో రాత్రి పూట ప్రయాణం చేస్తారని, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో ప్రయాణం చేసేవారికి ఎలాంటి ఇబ్బందులూ ఉండవని అన్నారు. హైమాస్ట్ విద్యుత్ దీపాలు ప్రారంభించుకోవడంతో ఈ ప్రాంతమంతా వెలుగులతో నిండి పోయిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ను కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంలో సఫలీకృతం అయ్యామని , మహబూబ్ నగర్ కార్పొరేషన్ నీటి అవసరాల కోసం 220 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జివో రావడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. ముడా నిధులతో కోటి యాభై లక్షల రూపాయలను వినియోగించి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు చేస్తున్నామని, అందులో వాకర్స్, గ్రీనరీ, పార్కింగ్, పార్క్ ఏర్పాటు కోసం మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేయడం జరిగిందని, జులై చివరి వరకు పనులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం ట్యాంక్ బండ్ పైన నాయకులతో కలిసి ఎమ్మెల్యే వాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, అవేజ్, అజ్మత్ అలి, ముస్తాక్, గంజి ఆంజనేయులు, లీడర్ రఘు, జహీర్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్.డి.ఓ జయ చంద్రారెడ్డి.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్:మంగళవారం భూభారతి చట్టం అమలుకు వీలుగా, ప్రజల భూసమస్యల పరిష్కారానికి అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయి, ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి మనోహరాబాద్ మండలం లోని పొతారం గ్రామము మరియు వెల్దుర్తి మండలం లోని పెద్దపూర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి వారి భూ సమస్యలు తెలుసుకొని , సమస్య పరిష్కారం జరిగేలా చూస్తామని తెలిపారు. అలాగే వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించి ప్రజలు మరియు రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేస్తామని ఆర్.డి. ఓ తెలిపారు. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుంది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు.

# ఆరోగ్యం, మానసిక శాంతిని ప్రోత్సహించేందుకు చిలుకూరు గ్రామంలో యోగా వాక్



మొయినాబాద్ జూన్ 3 (నగర నిజం): ఆరోగ్యం, మానసిక శాంతిని ప్రోత్సహించేందుకు చిలుకూరు గ్రామంలో మంగళవారం ప్రముఖ యోగా గురువు యెల్గాణి మహేశ్వరి గౌడ్ ఆధ్వర్యంలో యోగా వాక్‌ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్థులంతా కుటుంబాలతో పాల్గొని యోగా ప్రయోజనాలను ఆస్వాదించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ యువత పురస్కార గ్రహీత వెంకటేశ్ గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, "యోగా మన జీవితంలో భాగమవ్వాలి. ఇది శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు, మానసిక స్పష్టత, భావోద్వేగ నియంత్రణకూ దోహదం చేస్తుంది. ముఖ్యంగా యువత దీన్ని నిత్య చర్యగా చేయాలి," అని సూచించారు. ఈ వాక్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కరాటే కోచ్‌లైన విశ్నువర్ధన్, నరేశ్ చారి, శంకర్, రమేశ్ చారి లు కీలకంగా సహకరించారు. వారు కార్యాచరణ ఏర్పాట్లు చూసి యువతను ఉత్సాహపరిచారు. యోగా వాక్ గ్రామ దేవాలయం వద్ద ప్రారంభమై ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ సందర్భంగా మహేశ్వరి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరికీ యోగా అందుబాటులో ఉండాలి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యోగా మీద అవగాహన పెరిగేలా చూడాలి," అని తెలిపారు. వాక్ అనంతరం యోగా ప్రదర్శనలు నిర్వహించగా, అందులో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తర్వాత రిఫ్రెష్మెంట్స్ పంపిణీ చేశారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామీణ తెలంగాణలో సమగ్ర ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇది ఒక మెరుగైన ప్రారంభంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించిన కుట్టు మిషన్లు పంపిణీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం జూన్ 4 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) హన్వాడ మండలం కొత్తపేట గ్రామంలో మంగళవారం నాడు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని హన్వాడ మండలం కొత్తపేట గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించి, సబ్సిడీ ద్వారా కుట్టు మిషన్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్రను గుర్తించి, వారిని అన్ని రంగాల్లో సమానంగా ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందిన తర్వాత కూడా మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు వద్ద మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ పొందవచ్చు అని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం కూడా మహిళల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాలను ఎంపిక చేసుకొని గ్రామాల్లో ఉన్న మహిళల సాధికారత కోసం పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య, గ్రామ స్వరాజ్య సంస్థ అధ్యక్ష , కార్యదర్శులు పప్పుల సుధాకర్, తల్లూరి సలేందర్ కుమార్, కో ఆర్డినేటర్ వట్టెం రాములమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం.

నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 3 : వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎస్ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో గత సంవత్సరంలో 78% ఉత్తీర్ణత సాధించింది. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఇసి కోర్సులకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్ లను, అధ్యాపకులను నియమించడం జరిగింది. ఎంపీహెచ్డబ్ల్యూ కోర్సు మహిళా విద్యార్థులకు అధ్యాపకులను కేటాయించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్యకి, డైట్ ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ కి, ఆర్జెడీ జయప్రద భాయ్ మేడంకి, ప్రిన్సిపాల్ ఎస్ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ ట్రబుల్ షూటర్ హరీష్ రావు జన్మదిన వేడుకలు





కుకునూరు పల్లి మండలం, జూన్, 3,(నగర నిజం): మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆపద్బాంధవుడు , అపర భగీరథుడు, గడియారమే అసూయపడే పని రాక్షసుడు , అన్న అని పిలిస్తే నేనున్నా అని భరోస ఇచ్చే నాయకుడు, అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కష్టపడే నాయకుడు , అభివృద్ధికి చిరునామా తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బస్ స్టాప్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లం ఐలయ్య ముదిరాజ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ ,దేవి రవీందర్ ,కిరణ్ చారి, బచ్చలి మహిపాల్, సంతోష్, అజిమొద్దిన్ ,రాజు, శ్రీకాంత్ నర్సింలు , గారగంటిసూరి ,సంపత్ ,కరుణాకర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.


# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం అందచేత

- మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా
- అనాధలుగా మారిన పిల్లలకు 53 వేలు రూపాయలు అందజేత
- ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్
- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి
- గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,3,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలని లో నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ రెండు రోజుల క్రితం మృతి సంవత్సరం క్రితం తల్లి పద్మ మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు వరుణ్ తేజ్, పవన్ తేజ్ అనాధలుగా మారినారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన రమేష్ రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు సంవత్సరం క్రితం రమేష్ భార్య పద్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలుగా మారినారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు 53 జన్మదినం సందర్భంగా 53 వేల రూపాయలు, నిత్యవసర సరుకులను తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఇలాంటి చేయూత ఎంతోమంది పేదవారికి, కరోనా కష్ట కాలంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించే వ్యక్తిగా నిలుస్తారు. హరీష్ రావు స్ఫూర్తితోనే పేదవారికి చేయూత నిస్తున్నామని తెలిపారు. వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. హరీష్ రావు జన్మదిన సందర్భంగా అనాధలైన పిల్లల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నిర్వాసిత గ్రామాలకు ఉపాధి లేక సంవత్సరము క్రితం రమేష్ భార్య పద్మ అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉండడంతో మల్లన్న సాగర్ లో వచ్చిన ప్యాకేజీ డబ్బులు మొత్తం ఆమెకి ఖర్చు అయిపోవడంతో మృతి చెందింది. భర్త రమేష్ గత రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలైనారు. వారికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో ఇద్దరు పిల్లలు రోడ్డు మీద పడడం జరిగింది వారినీ హరీష్ రావు సహకారం కలెక్టర్ నోటీసులో పెట్టి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని తెలిపారు. పిల్లలిద్దరిని ఎస్సీ హాస్టల్ లో చేర్పించి బిఆర్ఎస్ ప్రభుత్వం హరీష్ రావు ఆధ్వర్యంలో వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామంలోని పెద్దలు, యువకులు పాల్గొన్నారు.


# హరీష్ రావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జుబేర్ పాషా



ములుగు మండలం, జూన్ , 3,(నగర నిజం): మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట జిల్లా ముద్దు బిడ్డ అందరినాయకుడు తన్నీరు హరీష్ రావు ని కోకపేటలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా. ఈ కార్యక్రమంలో ములుగు మండల జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ , మామిడ్యాల సర్పంచ్ పిర్జాది గూడా కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్, యువనాయకులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**మంజూరైన పత్రం ని అందించి భూమి పూజలో పాల్గొన్న**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం జూన్ 4( ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం తిరుమలగిరి, మునిమోక్షం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పత్రాన్ని అందించి నిర్మాణానికి భూమి పూజలు పాల్గొన్ని . అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎవరికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని , వారి హాయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటి హామీ అమలు చేస్తున్నామని, ప్రతి సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని , అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, నవనీత, షబ్బీర్ హుస్సేన్, యాదిరెడ్డి, రఘు దాసరి, శారద , రఘుపతి రెడ్డి, లింగం నాయక్, కేశవులు మండల తహశీల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను విఫల ప్రయోగంగా చూపడానికి కుట్రలు

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకునే బాధ్యత మనదే**




ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : సబ్బండ వర్గాలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం సాదించిన కేసీఆర్ ను దొంగదెబ్బ తీసి తెలంగాణను ఆగం చేయడానికి, తెలంగాణ రాష్ట్రాన్ని విఫల ప్రయోగంగా చూపడానికి కుట్రలు పన్నుతున్నారని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను తెలంగాణ వ్యతిరేకుల కుట్రల నుండి కాపాడుకోవడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా శంషాబాద్ లోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ జెండాను, బీఆర్ఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... తెలంగాణకు మొదటి నుంచి బద్దశత్రువు కాంగ్రెస్ పార్టీయేనని, తెలంగాణ ప్రజలను మోసం చేయడమే ఆ పార్టీ విధానమని విమర్శించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపారని, మలిదశ ఉద్యమంలో వందలాది మంది విద్యార్థుల బలిదానాలకు ప్రత్యక్ష కారణం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. సబ్బండ వర్గాలను ఏకం చేసి కేసీఆర్ చేసిన ఉద్యమం, దేశంలోని పార్టీలన్నింటిని తెలంగాణకు అనుకూలంగా ఒప్పించిన కేసీఆర్ చాణక్య నీతి ముందు కాంగ్రెస్ ఆటలు చెల్లలేదని ఆయన వివరించారు. విధిలేని పరిస్థితుల్లో తెలంగాణ ప్రజల ముందు తలవంచిన కాంగ్రెస్ పార్టీ తన కుట్రలు మాత్రం మానలేదని దుయ్యబట్టారు. తెలంగాణ వ్యతిరేకులకు పార్టీని, ప్రభుత్వాన్ని అప్పజెప్పి మరోసారి వంచించిందని దెప్పిపొడిచారు. అడ్డగోలు అబద్ధాలతో అధికారంలో వచ్చి వాటిని నెరవేర్చకుండా రోజుకో కొత్త నాటకం ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చేవరకు కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరాన్ని ఎండబెట్టి, పాలమూరు ప్రాజెక్టును మూలనపెట్టి తెలంగాణను ఎడారిగా మార్చాలని చూస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కుట్రలు తెలంగాణ వ్యతిరేక శక్తుల వల్లే జరుగుతున్నాయని ప్రజలకు అర్థమయ్యిందని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బూర్కుంట సతీష్, మాజీ ఎంపిపిలు కృపేష్, దిద్యాల జయమ్మ, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, కర్నాటి రమేశ్ గౌడ్, కొత్త కిషన్ గౌడ్, చీరాల రమేశ్, మోహన్ రావు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి, కొండూరి వెంకటేశ్, కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పాశ్చ భాష, బహదూర్ నాయక్, మహ్మద్ పాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, యువజన విభాగం నాయకులు జెర్కోని రాజు, బద్రీనాథ్ గుప్త, కర్నె అరవింద్, హబీబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరి పిల్లలను.. మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆహ్లాదకరమైన వాతావరణం**
**ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**
**టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ**
**యాచారంలో యూటీఎఫ్ విద్యార్థుల నమోదు ప్రచార జాతా**




ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు మంగళవారం యాచారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ, జిల్లా కార్యదర్శి మల్లేశ్, ఉపాధ్యక్షులు బింగి రాములయ్య, జిల్లా కోశాధికారి జగన్నాథం హాజరై మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు చెల్లించడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో రకాల సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, గుడ్లు, రాగి జావ, డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన ఆటస్థలం, తదితర సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. అందుకు తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించి, నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత యువతపైన కూడా ఉందన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్య తగ్గకుండా ఉండాలంటే, విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయన్నారు. ప్రైవేట్ పాఠశాలల మాయలో పడి లక్షల రూపాయలు నష్టపోవద్దని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు పి.అంజయ్య, కార్యదర్శి ధనరాజ్, వీఓటీటీ బాధ్యులు వెంకటేశం, కిరణ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ' పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి '

**సుధీర్ఘ కాలంగా ఉద్యమిస్తున్న సంఘం కేవలం టీడబ్ల్యూజేఎఫ్**
**అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే..**
**జర్నలిస్టుల సమస్యల సాధనకు సమిష్టిగా కృషి చేయాలి**
**చిన్నా, పెద్ద తేడాలేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి**
**అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**
**ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలి**
**టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు**
**ఇబ్రహీంపట్నంలో టీడబ్ల్యుజేఎఫ్ డివిజన్ స్థాయి సమావేశం**
**పట్నం నియోజకవర్గ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**




ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరాశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూర్ హర్షిత గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగులోనే కొనసాగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చినా జిల్లా వ్యాప్తంగా ఇవ్వాల్సి ఉందన్నారు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పాటు ఇతరేతర ప్రధాన సమస్యలన్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాలపరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పెద్ద పత్రికలను తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డులను అందజేయాలని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని వర్తింపజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టులందరికీ ఫీజు రాయితీ లెటర్లు అందజేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా విద్యాధికారికి లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క జర్నలిస్టు పాఠశాల ప్రారంభం కాగానే జిల్లా విద్యాధికారిని కలిసి లేటరు తీసుకునే ప్రయత్నం చేయాలని, ఒకవేళ్ళ జిల్లా విద్యాధికారి లేటర్ ఇవ్వకపోతే తమ దృష్టికి తేవాలన్నారు. తామంతా జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటామని ప్రతి జర్నలిస్టుకు తమ పిల్లల చదువుల ఫీజు రాయితీ లీటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ అనేక సంవత్సరాలుగా ఉద్యమిస్తుందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం అందరూ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**పట్నం నియోజకవర్గ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం డివిజన్ స్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సిలివేరు యాదగిరి, పల్నాటి జగన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పంది శ్రీను, జుబ్బూరి కుమార్, గుండెమోని శివకుమార్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర లింగం, నలపరాజు సైదులు, కోశాధికారిగా ఆలంపల్లి రవీందర్, ప్రచార కమిటీ సభ్యులుగా కందుకూరి నగేష్ ఎన్నికయ్యారు. త్వరలో జరుగుతున్న జిల్లా కమిటీకి ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పంది వెంకటేష్, పంది క్రాంతికుమార్, దుబ్బాక యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జోగు శ్రీనివాసులు ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ప్రతిపాదించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు చిలువేరు సురేష్, శ్రీశైలం, శంకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**కాంగ్రెస్ తెచ్చిన భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు మేలు**
**కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా, జూన్ 3 ( నగరనిజం ) : రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వివరించారు. కేశంపేట్ మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని ఆమె వివరించారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహాసిల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ రెండవ విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరుటకు రెండవ విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీ వరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలకు ఆప్షన్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసి ఇబ్రహీంపట్నం కళాశాలకు కేటాయించబడిన విద్యార్థులు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోగలరు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగుతున్న ఈ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, డెయిరీ సైన్స్ మరియు క్రాప్ ప్రొడక్షన్), బిఎస్సి (ఫిజికల్ సైన్సెస్), లాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పిహెచ్. డి, నెట్, సెట్ మొదలైన అత్యున్నత విద్యార్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతోందని, ఎన్ఎస్ఎస్, కెరీర్ గైడెన్స్, పీజీ ఎంట్రన్స్ కోచింగ్ మొదలైన శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. ఈనెల 8వ తేదీ వరకు ఆన్లైన్లో రూ.400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆప్షన్లు ఈనెల 9 వరకు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. వివరాలకు చరవాణి నంబర్లు 9441705076, 938106920 లలో సంప్రదించాలని సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ముకునూర్, కప్పపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భూభారతి చట్టం ద్వారా విచారణ జరిపి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అధికారులు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలి

## సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

## యాచారంలో సీపీఐ(ఎం) మండల కమిటి సమావేశం



ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. జూన్ 14,15 తేదీల్లో జరగనున్న సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... జూన్ 14, 15వ తేదీలలో జరిగే మండల సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతుల సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. రాజకీయ అసమానతల నుండి ప్రజలను రక్షించడానికి తయారు కావాలని, ప్రశ్నించడం నేర్చుకోవాలని కోరారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ వైఫల్యాలపై ప్రజలను నిత్యం చైతన్య చేస్తూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అట్లాగే మండలంలో భూ సమస్యలు చాలా రోజులు నుంచి పేరుకుపోయివున్నాయని వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఏళ్ళ తరబడిగా పేద ప్రజలు సాగుచేసుకుంటున్న గైరాన్, పోరంబోకు, అసైన్మెంట్ భూములకు హక్కులు కల్పించాలని, భూదాన్, సీలింగ్, సాధా బైనామా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. దరణి ద్వారా తప్పులు దోరలి చాలా మంది తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూన్నారని, ఫార్మా నిషేధిత జాబితాలో వున్న భూములలో రైతుల పేర్లు ఆన్లైన్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కావున భూ భారతి రెవెన్యూ సదస్సులలో ప్రతి ఒక్కరి దరఖాస్తును పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే తహశీల్దార్ కార్యాలయం వద్ద అధికారుల నిలదీసి సమాధానం చెప్పేవరకు సీపీఐ(ఎం) పార్టీగా ఊరుకోమని హెచ్చరించారు. పేదలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు ఫిరాటీ వెంకటయ్య, తావునాయక్, జగన్, బాలరాజు, మౌనిక, కార్యదర్శులు భూషణ్, రమేష్, యాదగిరి, శ్రీరాములు, సత్యానారయణ, బంటి, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు ఎంతో మేలు

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ 3 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ఒక స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించేందుకు నూతన 'చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. రెవెన్యూ సదస్సులలో భూమికి సంబంధిత సమస్యల అర్జీలను స్వీకరించి అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను కొత్త చట్టంలో పొందుపరిచిందని స్పష్టం చేశారు.రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీకి తగు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# న్యూ నాగోల్ లోని ఎస్సే డాంగే భవన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తపేట్/నగర నిజం : తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు న్యూ నాగోల్ లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్ ఎ డాంగే భవన్ లో దండు నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనబొడ్డుపల్లి కృష్ణ,( సిపిఐ రాష్ట్ర సబ్ కమిటీ మెంబర్) జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. తెలంగాణ కోసం అమరవీరులైన కుటుంబాలకు నేటికీ న్యాయం జరగలేదని సకల జనులు ఉద్యమిస్తే వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నేటికీ సకల జనులకు న్యాయం జరగటం లేదని విమర్శించారు. సబ్బండ వర్గాలు అనేక ఆశలు పెట్టుకుని జీవిస్తున్న వారి ఆశలు అడియాసలే చేస్తున్న పాలకవర్గాలను నిలదీయడానికి మరో సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడుతల మల్లేష్, ఆర్ .యాదగిరి, సంగు సైదారావు, ఎండి పాషా మియా జి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కాలనీలో కరెంటు కోతలు లేకుండా చేశా : మీ లూకాస్



రామంతపూర్/నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో గతంలో విపరీతమైన కరెంటు కోతలు ఉండేటివి అని వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న లూకాస్ తెలియజేశారు. నేను ఎప్పుడైతే ప్రెసిడెంట్ గా ఈ కాలనీకి ఎన్నికయ్యానో ఆ తర్వాత మూడు ట్రాన్స్ఫారాలు పెట్టించి కరెంటు కోతలు లేకుండా చేశానని అన్నారు. మరొకసారి అవకాశం ఇస్తే లక్ష్మీనారాయణ కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా చేస్తానని అన్నారు.

# మత్తు పదార్థాలు తీసుకునే వారిని వకీల్ బిల్డింగ్ నుండి తొలగించా : మీ లూకాస్



రామంతపూర్/ నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో వకీల్ బిల్డింగ్ అనేది ఫేమస్ అందులో గతం విపరీతంగా డ్రగ్స్, గంజాయి మద్యం సేవించేవారని దాంతో మహిళలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు అని ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ తెలిపారు. నేను ప్రెసిడెంట్ గా ఎన్నికైన తర్వాత వారందరినీ వెళ్ళగొట్టడం జరిగిందని అన్నారు. కాలనీ భద్రత తనకు ఉందని ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించారు.

# కాలనీ అభివృద్ధికి మీరేం చేస్తారని తన ప్రత్యర్థులకు అడగండి : లూకాస్



రామంతపూర్/నగర నిజం : ఈనెల 8వ తేదీన జరగబోయే ఎన్నికల ప్రచారంలో భాగంగా తన ప్రత్యర్థులు మిమ్మల్ని కలిసి ఓటు వేయమని అడుగుతేకాలనీలో ఏమి అభివృద్ధి చేస్తారని అడగండని కాలనీ వాసులకు ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లూకాస్ సూచించారు. తనను కూడా అడగండని తెలిపారు.

# గతంలో రోడ్లు, డ్రైనేజీలు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో ఆలోచించండి : మీ లూకాస్



రామంతపూర్/నగర నిజం : రామంతపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ లో గతంలో రోడ్లు డ్రైనేజీలు ఎలా ఉన్నాయో తాను గెలిచిన తర్వాత ఎలా ఉన్నాయో కాలనీ వాసులు ఒకసారి ఆలోచించాలని ప్రెసిడెంట్ అభ్యర్థి లూకాస్ తెలిపారు. నన్ను మళ్లీ ఒకసారి గెలిపిస్తే ఇంకా కాలనీని అభివృద్ధి పథంలో ఉంచుతానని అన్నారు.

# యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం




నగర నిజం/: కొత్తపేట డివిజన్ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర కాలనీలో,రోడ్ నెంబర్ 6 ,7 లో నూతన యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వాహకులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవంలో వారితోపాటు నాయకులు మంచి రాజేష్, గట్టు మహేష్, కాలనీ అధ్యక్షుడు సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఏం. జోష్ణ మాట్లాడుతూ, అంతర్జాతీయ ,ప్రమాణాలతో పిల్లల భవిష్యత్తుకు మంచి పునాది వేయడానికి ఈ స్కూల్ స్థాపించబడిందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పిల్లలకు విద్యను అందించడం జరుగుతుందని,అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం